

ముస్లిం రిజర్వేషన్లు

## రద్దు చేస్తాం

2లో

సిద్దిపేట బహిరంగ సభలో అమిత్ షా



5లో

## రకుల్.. జిగేల్

FLASH EDITION
WWW. AMMADAILY.COM
EVENING 5PM
AMMA NEWS
డిజిటల్
గురువారం
25 ఏప్రిల్ 2024



## ఇక తీన్మారే

ఎమ్మెల్సీ బైపోల్ షెడ్యూల్ రిలీజ్

మే 27న ఎలక్షన్.. సీఎం కు మల్లన్న థ్యాంక్స్

2లో..



## భారీగా నామినేషన్లు

ఖమ్మంలో కాంగ్రెస్ ధూంధాం

పొంగులేటి, తుమ్మల, రేణుక వెంట రాగా

2లో..



ప్రధాని మోడీ, రాహుల్‌కు నోటీసులు

ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నోటీసులు

ఏప్రీల్ 29లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

2లో..



రాజీనామా లేఖతో రేపే వస్తా..

## నువ్వు వస్తావా?

సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్

2లో..

# రిజర్వేషన్ల రద్దుకు

# బీజేపీ కుట్ర



రాజ్యాంగంపై మోడీ సర్కార్ ఆఖరి యుద్ధం ప్రకటించింది’

సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు.. బీజేపీ నయవంచన ఛార్జిషీట్ విడుదల

కార్యక్రమంలో పాల్గొన్న దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు

అమ్మన్యూస్ ప్రతినిధి, హైదరాబాద్




ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది. రిజర్వేషన్ల రద్దు కోసం బీజేపీకి 400 సీట్లు కావాలి. బీజేపీకి మద్దతిస్తే నూరు శాతం రిజర్వేషన్ల రద్దుకు దారి తీస్తుంది. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు అండగా నిలబడాలి. రిజర్వేషన్లు వద్దనుకుంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలి. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అనే దానిపై వచ్చే ఎన్నికలు రెఫరెండం.


- సీఎం రేవంత్ రెడ్డి

బీజేపీ దేశ సంపదను క్రోని క్యాప్టలిస్ట్ లకు అప్ప చెప్పింది.దేశ సంపదను క్రోని క్యాప్ట లిస్ట్ లకు ఎలా దోచి పేట్టిందో రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా తిరిగి దేశం అంతా ప్రచారం చేశారు. బీజేపీ దేశ ప్రజలకు చేసిన నయవంచన ను ఛార్జ్ షీట్ ద్వారా ప్రతి ఒక్కరికీ తెలియ చేస్తాము

- భట్టి విక్రమార్క
డిప్యూటీ సీఎం.



# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర




**అమ్మన్యూస్, హైదరాబాద్:** భారత రాజ్యాంగంపై బీజేపీ ఆఖరి యుద్ధం ప్రకటించిందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు ఆ పార్టీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దు కోసం కమలం పార్టీకి 400 సీట్లు కావాలన్న ఆయన, ఓటు బలంతో రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకుందని దుయ్యబట్టారు. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అనే దానిపై రెఫరెండమే ఈ పార్లమెంట్ ఎన్నికలని, రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని కోరారు. హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన బీజేపీపై ఛార్జ్‌షీట్ విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాద్లోని గాంధీభవన్‌లో భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ పార్టీ ఛార్జిషీట్ విడుదల చేసింది. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నయవంచన పేరుతో, పదేళ్లలో బీజేపీ మోసం – వందేళ్ల విధ్వంసం ట్యాగ్‌లైన్‌తో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పదేళ్ల ఎన్డీఏ పాలన వైఫల్యంపై ఛార్జ్‌షీట్ విడుదల చేశామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల తర్వాత బీజేపీ కుట్రలపై ప్రజలకు వివరించాల్సి ఉందన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలిస్తామని మోదీ మోసగించారని విమర్శించారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మోదీ సర్కార్, మూడు నల్ల చట్టాలను తెచ్చి అన్నదాతలను బానిసలుగా చేసేందుకు యత్నించిందని దుయ్యబట్టారు. కార్పొరేట్ కంపెనీలకు ఎన్డీఏ ప్రభుత్వం లొంగిపోయిందన్న సీఎం, చేనేత నుంచి కుటీర వరిశ్రమల వరకు జీఎస్టీ విధించి దోపిడీ చేశారని మండిపడ్డారు. దేశాన్ని రూ.168 లక్షల కోట్ల అప్పుల ఊబిలో ముంచారన్న ఆయన, గత ప్రధానులందరూ కలిసి రూ.54 లక్షల కోట్లు అప్పులు చేస్తే, పదేళ్లలో మోదీ ప్రభుత్వం రూ.113 లక్షల కోట్లు అప్పులు చేసిందని ఆరోపించారు.

> పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం నాశనమైంది.. ఒక్కో పనిని చక్కదిద్దుతూ వస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి

**అందుకు రెఫరెండమే ఈ ఎన్నికలు**

ఆర్ఎస్ఎస్ అజెండాను బీజేపీ అమలు చేసిందని సీఎం విమర్శించారు. రాజ్యాంగంపై బీజేపీ ఆఖరి యుద్ధం ప్రకటించిందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు ఆ పార్టీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దు కోసం కమలం పార్టీకి 400 సీట్లు కావాలన్న సీఎం, ఓటు బలంతో రిజర్వేషన్ల రద్దుకు కంకణం కట్టుకుందన్నారు. కాంగ్రెస్‌పై విష ప్రచారం చేసి ఎలాగైనా గెలవాలని చూస్తు న్నారని మండి పడ్డారు. ఈ క్రమంలోనే బీజేపీకి మద్దతిస్తే నూరు శాతం రిజర్వేషన్ల రద్దుకు దారి తీస్తుందని, రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని కోరారు. రిజర్వేషన్లు ఉండాలా? వద్దా? అనే దానిపై రెఫరెండమే ఈ పార్లమెంట్ ఎన్నికలని స్పష్టం చేశారు.




# ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తాం

**ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సంక్షేమమే ముఖ్యం | తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చిన కాంగ్రెస్ | సిద్దిపేట బహిరంగ సభలో అమిత్ షా**



**(అమ్మన్యూస్, సిద్దిపేట):** కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ముస్లిం రిజర్వేషన్లు తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లబ్ధి చేకూరుస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బీజేపీ విశాల జన సభ పేరిట ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో పరిష్కరించినట్లు తెలిపారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ఢిల్లీకి తెలంగాణ రాష్ట్రంను ఏటీఎంగా మార్చారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఒక్కటే అన్నారు. కాళేశ్వరం అవినీతిపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు విచారణ జరపలేదని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలివస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా సిద్దిపేట సభలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ఇక తీన్మారే

**అమ్మన్యూస్, హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ.. వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవి కాలం ఉండగా.. ఇటీవల ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి గత డిసెంబర్ 9న రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఖాళీ అయిన నాటి నుంచి ఆరు నెలల్లో ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉండగా.. ఈ నేపథ్యంలోనే ఆ ఎన్నికకు తాజాగా షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. మే2న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మే 2 నుంచి 9 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. మే 13న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చింది. మే 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ జరగనుండగా.. జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇక ఈ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను ఆ పార్టీ ఖరారు చేసింది.

# గుత్తా ఇంటికి కుందూరు

**నల్లగొండ జిల్లాలో రంజుగా రాజకీయాలు**

**సర్వత్రా హాట్ టాపిక్**



**(అమ్మన్యూస్, నల్లగొండ):** నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి వెళ్లి మద్దతు కోరారు. ఆ సమయంలో సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డి కూడా అక్కడే ఉన్నారు. రఘువీర్ రెడ్డితో పాటు ఆయన తండ్రి మాజీ మంత్రి జానారెడ్డి కూడా వెళ్లినట్లు సమాచారం. ఈ లెక్కన చూస్తే సీఎం రేవంత్ రెడ్డి ఆపరేషన్లో భాగంగా గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన తనయుడు అమిత్ రెడ్డి హస్తం గూటికి వచ్చే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీపై విమర్శ లు చేసిన రెండు రోజుల్లోనే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు నేరుగా ఇంటికి రావడం అంటే గుత్తా మనసులో ఉన్న అభిప్రాయం ఏంటో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

**ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**

**నన్ను గెలిపించండి.. మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేస్తా**



**అమ్మన్యూస్, మల్కాజ్‌గిరి:** తాను 25 ఏళ్ల నుంచి ప్రజా క్షేత్రంలో సేవ చేసుకుంటూ ఉన్నానని మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి , మేడ్చల్ మల్కాజ్ గిరి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కె.పి వివేకానంద గౌడ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి నివేదిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాగిడి లక్ష్మారెడ్డి.. మనం గెలిపించుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నారని, మల్కాజ్‌గిరిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజలారా ఆలోచించాలని సూచించారు. ఆరు గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు మల్కాజ్‌గిరిలో ఓటు హక్కు కూడా లేదని చెప్పారు. తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, మల్కాజ్‌గిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని.. ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేద్దాం.. అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. మేడ్చల్ మున్సిపాలిటీలో రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజిని ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదన్నారు. మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ కాపాడుకుంటూ వచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు.

**మెట్రోలో ప్రయాణించిన నేతలు**

ఎల్బీనగర్ నుంచి కూకట్ పల్లి వరకు మెట్రోలో రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రయాణించారు. అనంతరం కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు స్వాగతం పలికారు. ఆనాడు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్ల పాలనలో గ్రేటర్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేశారని చెప్పారు. హైదరాబాద్‌కు లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చి హైదరాబాద్ డెవలప్ చేశారని రాగిడి లక్ష్మారెడ్డి చెప్పారు.

# ప్రధాని మోడీ, రాహుల్‌కు నోటీసులు



**అమ్మన్యూస్, ఢిల్లీ:** ఎన్నికల వేళ విద్వేష ప్రసంగిస్తూ ఎన్నికల కోడ్ ఉఘంగిస్తే కేంద్ర ఎన్నికల సంఘం యాక్షన్ తీసుకుంటుంది. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి నోటీసులు పంపింది. బీజేపీ, కాంగ్రెస్ ఫిర్యాదులపై ఎన్నికల సంఘం విచారణ చేపట్టింది. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీలకు గురువారం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను మోడీ, రాహుల్ ఉల్లంఘించినందుకు నోటీసులు ఇచ్చినట్లు ఈసీ పేర్కొంది. ఏప్రిల్ 29 ఉదయం 11 గంటల లోపు ఇరువురు నేతలు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ చేసిన ప్రసంగాలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ ఇద్దరు నేతలు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా విద్వేషపూరిత ఆరోపణలు, విమర్శలు చేస్తూ ప్రసంగించారు. ఈ వ్యవహారంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ చీఫ్‌ను ఈసీ వివరణ కోరింది. అలాగే మోడీ, రాహుల్ ప్రసంగాలపై ఈసీ అసహనం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులు ఎన్నికల నియమావళిని అనుసరిస్తున్నాయా లేదా అన్నది ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, అది పార్టీ బాధ్యత అని కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది.



సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన రఘురాం రెడ్డి. మంత్రి పొంగులేటి తో కలిసి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన రఘురామిరెడ్డి.



చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న రంజిత్ రెడ్డి. చిత్రంలో కాంగ్రెస్ నేతలు ఫహీం ఖురేషీ, జగదీశ్వర్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి



ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రఘురామిరెడ్డి నామినేషన్. కార్యక్రమంలో పాల్గొన్న రేణుకా చౌదరి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూనంనేని



ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన సందర్భంగా ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన తీన్మార్ మల్లన్న

# భారీగా నామినేషన్లు

### ముగిసిన ఎంపీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం

### మల్కాజిగిరిలో అత్యధికం

**(అమ్మన్యూస్, హైదరాబాద్):** తెలంగాణ ఎంపీ ఎన్నికల్లో కీలక ఘట్టం పూర్తయింది. నాలుగో దశ ఎన్నికల కోసం నామినేషన్ల గడువు గురువారం మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ల ఘట్టం ముగిసింది. మల్కాజిగిరి ఎంపీ స్థానానికి భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. 3 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో క్యూలో ఉన్న వారికి నామినేషన్ వేసేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా 18వ తేదీ నుంచి 25 వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 29న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. మే 13న పోలింగ్ నిర్వహించి జూన్ 4 ఓట్లు లెక్కించి ఫలితాలను వెల్లడిరచనున్నారు. ఈసీఐ వెబ్‌సైట్‌లో గురువారం 3 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు నామినేషన్ల వివరాలిలా ఉన్నాయి. ఆదిలాబాద్‌లో 39, భువనగిరిలో 81, చేవెళ్ల 59, మల్కాజిగిరి 101, మెదక్ 55, నాగర్ కర్నూలు 23, నల్లగొండ 85, సికింద్రాబాద్‌లో 60, పెద్దపల్లి 74, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బైపోల్‌కు 38 నామినేషన్లు దాఖలు అయినట్లు సమాచారం.



# మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

### ఖమ్మంలో జోరుగా ప్రచారం

### నామాకే మా ఓటు అంటున్న వాకర్స్



**(అమ్మన్యూస్, ఖమ్మం):** మళ్లీ గెలిపిస్తే ఖమ్మం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఉదయం ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్స్‌లో వాకర్స్ ను కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ నుంచి మంచి స్పందన లభించింది. గ్రౌండ్ లో వాకర్స్ కోసం వాకింగ్ ట్రాక్, మంచినీటి పైపు లైన్, పంపు ఏర్పాటు తో పాటు షటిల్ కోర్టు లో వసతులు కల్పించిన నాయకుడు నామ అని వాకర్స్ తెలిపారు. గ్రౌండ్ ను అభివృద్ధి చేసిన నామ గారికి వాకర్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు, కార్పొరేటర్ ఆయిన బుడిగం శ్రీనివాస్ గారు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. నామ నాగేశ్వరరావు ఇచ్చిన లక్షలాది రూపాయల నిధులతోనే గ్రౌండ్ లో వాకింగ్ ట్రాక్, వాటర్ పైపు లైన్, పంపు, షటిల్ కోర్టు తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. తప్పనిసరిగా ఈ సారి కూడా నామ గారికే ఓటు వేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నామా మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంచి మెజార్టీతో గెలిపిస్తే అన్ని విధాలా అండగా ఉండి మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.

# ఖమ్మంలో కాంగ్రెస్ ధూంధాం

### పొంగులేటి, తుమ్మల, రేణుక వెంట రాగా

### నామినేషన్ వేసిన రఘురామిరెడ్డి

### వందలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

**అమ్మన్యూస్,ఖమ్మం:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా రామ సహాయం రఘురామిరెడ్డి నామినేషన్ వేశారు. ఆయన నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఖమ్మంలో గురువారం జోష్ నెలకొంది. కాల్వొడ్డు నుంచి కలెక్టరేట్‌కు భారీ ర్యాలీతో వచ్చారు. వందలాదిగా కాంగ్రెస్ శ్రేణులు కదిలి రాగా.. వామపక్షాల కూడా మద్దతు తెలిపాయి. భారీ జన సందోహం మధ్య జరిగిన ర్యాలీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్‌తో కలిసి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీతో వచ్చి నామినేషన్ దాఖలు చేశారు.



# రాజీనామా లేఖతో రేపే వస్తా.. నువ్వు వస్తావా?

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్



**(అమ్మన్యూస్, మెదక్):** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు హరీశ్‌రావు కౌంటర్ ఇచ్చారు. రేపు ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్తూపం దగ్గరకి రాజీనామా లేఖతో వస్తా..నువ్వు వస్తావా? అని హరీశ్‌రావు మరోసారి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన ర్యాలీలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. మెదక్ నుంచి రేవంత్ రెడ్డికి చాలెంజ్ వేస్తున్నా.. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా అన్నారు. రేపు ఉదయం 10 గంటలకు అసెంబ్లీ ముందు ఉన్న అమరవీరుల స్థూపం వద్దకు రాజీనామా లేఖతో వస్తున్నా.. నువ్వు వస్తవా..? అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానన్నది నిజమైతే.. బాండ్ పేపర్ మీద రాసిచ్చిన గ్యారంటీలు అమలు చేసే మాట నిజమైతే.. గన్ పార్క్ వద్దకు రా.. రాజీనామా లేఖలను మేధావుల చేతుల్లో పెడుదాం. ఆగస్టు 15 లోగా రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే నా రాజీనామా లేఖను తీసుకెళ్లి స్పీకర్‌కు ఇస్తారు. ఒక వేళ అమలు చేయకపోతే నీ రాజీనామా లేఖ గవర్నర్‌కు ఇస్తారు. నువ్వు దానికి సిద్ధమా అని అడుగుతున్నానని అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# హామీల అమలు బాధ్యత నాది

### చెయ్యి గుర్తుకు ఓటెయ్యండి.. చేవెళ్ల అభివృద్ధికి సహకరించండి.

### నామినేషన్ దాఖలు అనంతరం చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి



**అమ్మన్యూస్, రాజేంద్రనగర్:** ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే రెండు మూడు అమలవుతున్నాయనీ, మిగతా వాటి అమలుకు తాను బాధ్యత తీసుకుంటానని చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, మొత్తంగా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేసేందుకు చిత్తశు ద్దితో పని చేస్తోందన్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముగియగానే వాటిని నూటికి నూరు పాళ్లు అమలు చేసి చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. చేవెళ్ల లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా గురువారం ఆయన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, కేంద్రంలో పదేళ్ళ పాటు అధికారంలో ఉన్న బీజేపీ...దేశానికి, తెలంగాణకు, ప్రత్యేకంగా చేవెళ్లకు చేసిందేమీ లేదన్నారు. ఈ కాలంలో కేంద్రం తెచ్చిన జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సామాన్యుల జీవితాలు సమిధలయ్యాయని వాపోయారు. నిత్యవసర వస్తువుల ధరలతో పేదలు బతకలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందన్నారు. ఈ సమస్యలేవీ బీజేపీకి పట్టడం లేదని విమర్శించారు. పైగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, విదేశాల్లోని నల్లధనాన్ని వెనక్కు రప్పించి ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న ప్రధాని మోడీ... తన హామీలను నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి చాలక సీఏఏ, ఎన్ఆర్‌సీ లాంటి చట్టాలతో మైనారిటీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మతాల మధ్య చిచ్చుపెట్టి బీజేపీ చోద్యం చూస్తోందని గుర్తు చేశారు. అందువల్ల చేవెళ్లలో బీజేపీకి ఓటేస్తే కొరివితో తలగోక్కున్నట్టేనని చెప్పారు. ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డికి ఓటేస్తే... నిండా మునుగుడేనని హెచ్చరించారు. చేవెళ్ల అభివృద్ధి కావాలన్నా, మత సామరస్యంతో జనం ఆనందంగా ఉండాలన్నా... పేదల హస్తమైన కాంగ్రెస్‌కే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. చెయ్యి గుర్తుకే ఓటేసి చేవెళ్ల ఎంపీగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి జగదీశ్ గౌడ్, సీనియర్ నాయకులు ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.



**తాండ్ర వినోద్ రావు ముమ్మర ప్రచారం**

ఖమ్మం బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రచారం లో దూసుకెళ్తున్నారు. ప్రతి ఒక్కరూ మోడీ మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారని, ఖమ్మంలో తన గెలుపు తథ్యమని వినోద్ రావు ధీమా వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ రుణం తీర్చుకుందాం

### ఆశీర్వదించి.. నన్ను గెలిపించండి.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు



**అమ్మన్యూస్, మెదక్:** మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారాన్ని ఇవాళ ఉధృతం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా రామంతపూర్ రామలింగేశ్వరాస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనలను తీసుకున్నారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి మాసాయిపేట వరకు ప్రచార రథంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో తనను ఆశీర్వదించాని కోరారు. మెదక్ గడ్డకు ప్రాతినిధ్యం వహించిన ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ రుణం తీర్చుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మ కుటుంబం చేసిన సేవ ఎనలేనిదని పేర్కొన్నారు. ఇందిరా హయాంలోనే మెదక్ జిల్లా ప్రాంతానికి పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చి చాలా వరకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు. అలాగే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. బీసీ బిడ్డగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి ఈ సందర్భంగా నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు. తనను భారీ మెజారిటీతో గెలిపించాని, సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాసాయిపేట ఎంపీటీసీ వి. కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వి. శ్రీకాంత్ రెడ్డి, మాసాయిపేట టౌన్ అధ్యక్షులు, జంగిటి భూపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముక్క దశరథ, మండల పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను లోకల్..

- బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్
- బీజేపీ అభ్యర్థి బండి సంజయ్
- కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టరు
- నాణేనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బొరుసు లాంటివి
- నన్ను ఓడించేందుకు రెండు పార్టీలు ఏకమయ్యాయి
- నామినేషన్ వేసిన బండి సంజయ్
- పాల్గొన్న కిషన్ రెడ్డి, గుజరాత్ సీఎం భూపేంద్ర బాయి పటేల్




**అమ్మన్యూస్, కరీంనగర్:** మా కెప్టెన్ మోడీ అని.. కాంగ్రెస్ కెప్టెన్ ఎవరని కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. ఇక బీఆర్ఎస్ కెప్టెన్ లేరు.. ప్లేయర్లు కూడా లేరని ఎద్దేవా చేశారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. బండి సంజయ్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషన్ తర్వాత కరీంనగర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించగా.. ర్యాలీలో నేతలు పాల్గొన్నారు. ఎస్ఆర్ఆర్ కాలేజీ, రాజీవ్‌చౌక్ మీదుగా టవర్ సర్కిల్ వరకు నేతలు ర్యాలీ నిర్వహించారు. టవర్ సర్కిల్ వద్ద భూపేంద్ర పటేల్, కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాణేనికి బొమ్మ, బొరుసు లాంటివని విమర్శించారు. తనను ఓడించేందుకు రెండు పార్టీలు ఏకమయ్యాయని అన్నారు. తానూ లోకల్, బీఆర్ఎస్ అభ్యర్థి నాన్‌లోకల్, కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా గుర్తుపట్టలేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. 12వేల కోట్ల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనకే ప్రజల మద్దతు ఉందని బండి సంజయ్ అన్నారు.

**తెలంగాణ సంక్షేమం మోడీ చూసుకుంటారు : గుజరాత్ ముఖ్యమంత్రి**

దేశం మొత్తం ప్రధాని నరేంద్ర మోడీ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. మరోసారి బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలు మే 13న ఓటు వేయాలని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు కూడా లేదని కిషన్ రెడ్డి విమర్శించారు. లోక్ సభ ఎన్నికల్లో ఇప్పటికే గుజరాత్‌లో బీజేపీ ఖాతా తెరిచిందని గుజరాత్ ముఖ్యమంత్రి భూపేందర్ భాయి పటేల్ తెలిపారు. సూరత్ లోక్‌సభ స్థానాన్ని బీజేపీ ఏకగ్రీవంగా గెలుచుకుందన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో 400 సీట్లలో విజయం సాధిస్తామని ధీమాను వ్యక్తం చేశారు. ఇంకా 399 సీట్లలో మనం గెలిపించాలని పిలుపునిచ్చారు. మోడీజీ మూడోసారి ప్రధానమంత్రి కానున్నారని స్పష్టం చేశారు. మోడీని ఆశీర్వదించండని, తెలంగాణ సంక్షేమాన్ని మోడీ చూసుకుంటారన్నారు. నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవాన్ని పెంచారని భూపేంద్ర బాయి పటేల్ అన్నారు.

# జైనథ్ మండలంలో కాంగ్రెస్ ప్రచారం

## తనకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించిన సుగుణ

**చేతి గుర్తు కు ఓటేసి బీఆర్ఎస్ బీజేపీలకు బుద్ధి చెప్పాలని పిలుపు**

**ఆశ కాదు తనది ఆశయమన్న సుగుణ**

**దుమ్మురేపే స్పీచ్‌తో ఆకట్టుకున్న సుగుణ**



అమ్మన్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్ : ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రజల మధ్యే ఉంటున్నారు. ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. జైనథ్ మండల కేంద్రంతో పాటు నిరాల గ్రామంలోనూ ప్రచారాన్నిహెరెత్తించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకులు జైనథ్ మండల కాంగ్రెస్ శ్రేణులతో ప్రజల చెంతకు వెళ్లారు. తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రధానంగా ఆత్రం సుగుణ తన స్పీచ్ తో ఓటర్లను ఆకట్టుకున్నారు. గత బీఆర్ ఎస్ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వాలను విమర్శిస్తూ ప్రసంగించారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని అభ్యర్థించారు. పేదింటి బిడ్డకు పేదల కష్టసుఖాలు తనకు తెలుసని, వారి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సేవ చేస్తానని తెలిపారు. తాను ఆశతో రాలేదు ఆశయం కోసం వచ్చినట్టు తెలిపారు. సీతక్క స్ఫూర్తి తో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఆదరించండి ఆశీర్వదించండి అంటూ ఓటర్లను సుగుణ అభ్యర్దించారు. బీఆర్ ఎస్ బీజేపీ ఇద్దరు అభ్యర్థులు ఇద్దరు ఒక్కటేనని వారికి ఓటేసి మీ ఓటును వృధా చేసుకోవద్దని కోరారు. కొంగు చాచి అడుగుతున్న ఒక్క అవకాశమివ్వండని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ ఎస్ ను సాగనంపామని స్ ఇప్పుడు అలాగే బీజేపీ ని కూడా ఓడించి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేలా అందరం కష్టపడి పని చేద్దామని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ప్రజల కోసం తన ప్రశ్నించే గొంతు ఆగదని అన్యాయాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. కాంగ్రెస్ పార్టీనే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని చెప్పారు. అలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో కూడా ఏర్పడేలా అందరం కృషి చెయ్యాలన్నారు. మోదీ ప్రభుత్వాన్ని ఓడిద్దామా అన్నప్రశ్నకు జనం నుండి ఓడిద్దామని పెద్ద ఎత్తున ప్రతిస్పందన వచ్చింది. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమన్నారు. ఇక్కడ ఆత్రం సుగుణను గెలిపించాలని ,జైనథ్ డబ్బాలు తెరిస్తే కాంగ్రెస్ ఓట్లే ఉండాలని పిలుపునిచ్చారు. సుగుణక్క ఇప్పటికే సర్వేలో మూడు పాయింట్లు ముందుందని ఇంకొంచెం కష్ట పడితే బీజేపీని ఓడించి కాంగ్రెస్ గెల్చుడు ఖాయమని కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. అనంతరం నిరాలలోనూ ప్రచారం నిర్వహించి ఆత్రం సుగుణను గెలిపించాలని కోరారు.

# బేలలో కాంగ్రెస్ రోడ్‌షోకు బ్రహ్మరథం

**ఊపందుకున్న ఆత్రం సుగుణ ప్రచారం**

**కంది శ్రీనివాసరెడ్డితో కలిసి విస్తృత పర్యటన**

**వారాంతపు సంతలోనేతల సందడి**

**తనకు ఓటేయాలని అభ్యర్థించిన ఆత్రం సుగుణ**



**అమ్మన్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:** ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్ధి ఆత్రం సుగుణ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బేల మండలకేంద్రంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ రోడ్ షో నిర్వహించారు. మండలకేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన రోడ్ షో కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారిపొడవునా అభ్యర్థి ఆత్రం సుగుణ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్ నినాదాలతో బేల మండల కేంద్రం దద్దరిల్లింది. రోడ్ షోలో నాయకులు కార్యకర్తలు ప్రచార కరపత్రాలు పంచుతూ స్టిక్కర్లు అతికిస్తూ చేతి గుర్తుకు ఓటేయాలని కోరారు. అంబేద్కర్ , పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. కుట్టు మిషన్ తొక్కి ఆత్రం సుగుణ , కంది శ్రీనివాస రెడ్డి ఓటర్లను ఆకట్టుకున్నారు. అనంతరం ఛాయ్ హొటల్ వద్ద ఛాయ్ తయారు చేసి స్వయంగా కంది శ్రీనివాస రెడ్డి అందించారు. బుధవారం వారంతపు సంత కావడంతో మార్కెట్లో అమ్మకం దారులు కొనుగోలు దారులతో మాట్లాడుతూ తనకు ఓటేయాలని సుగుణ అభ్యర్థించారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో మొట్ట మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ఒక మహిళకు, అందులో ఆదివాసీ బిడ్డకు టికెట్ ఇచ్చిందని అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆమెను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కే పోటీ అని, బీఆర్ఎస్ పని ఎప్పుడో అయిపోయిందని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కిన బీజేపీ, మోడీ సర్కార్ పదేండ్లలో ఎంతమందికి ఉద్యోగాలిచ్చారని ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ఎవరు ఏమిటో వారికి పక్కా తెలుసని అన్నారు. అందుకే రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ఘోరి కట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఆత్రం సుగుణ అన్నారు.






# కాంగ్రెస్‌లో చేరికల తుఫాన్

## కండువాలు కప్పి స్వాగతించిన ఆత్రం సుగుణ కంది శ్రీనివాస రెడ్డి ... చేరికల పట్ల సుగణ హర్షం.. గెలుపుపై ధీమా

**అమ్మన్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్ :** పార్లమెంట్ పరిధిలోని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేరికల పరంపర కొనసాగుతోంది. అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తో కలిసి బేలమండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి వారు హాజరయ్యారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆత్రం సుగుణ , కంది శ్రీనివాస రెడ్డి లను శాలువాలతో సత్కరించారు. ఇతర పార్టీల నుండి పలువురు బేల మండల వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బేల మండలం భాదీ గ్రామ కాంగ్రెస్ నాయకులు సుంకరి శ్రీనివాస్,దంతేల రాజేష్,ముల్లె దత్తు, వజీర్ ఖాన్ ఆధ్వర్యంలో వి. విశాల్, యం.శ్రావణ్, జీ.మహదేవ్, పి.అశోక్,నయీం,ఎం దత్తు,టి.నాగోరావు,జీ. భీంసన్,టి, విలాస్ ,టి. సురేష్,మెుబీన్,జీ. రమేష్,శంషద్,అహ్మద్ తదితరులకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పార్టీలో రోజురోజుకూ చేరికలు జరగడం పట్ల ఆత్రం సుగుణ హర్షం వ్యక్తం చేసారు. పార్టీ మరింత బలోపేతమయి తన గెలుపుకు ఈ చేరికలు తోడ్పాటునందిస్తాయని ఆమె అన్నారు.









# SHOW BOX



RAKUL



## డోసు పెంచేసిందిగా..

సౌత్ లో టాప్ హీరోయిన్‌గా చలామణి అయిన పూజా హెగ్డే తెలుగులో ఒక మంచి ఆఫర్ కోసం ఎదురుచూస్తోంది. అయితే ఈలోగా బాలీవుడ్ లో వచ్చిన ఛాన్సులను చేస్తూ వస్తోంది. అలాగే వచ్చిన ఏ చిన్న అవకాశాన్ని వదిలి పెట్టడం లేదు. ప్రస్తుతం అమ్మడు షాహిద్ కపూర్‌తో దేవా సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాలో పూజా హెగ్డే నటన, అభినయంలో రెచ్చిపో తుందట. ఇదిలా ఉంటే తాజాగా పోస్టు చేసిన అమ్మడు ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## రకుల్.. జిగేల్

‘కెరటం’ సినిమాతో పరిచయమైన రకుల్ ప్రీత్.. ఆ తర్వాత తన అందంతో వరుసగా అవకాశాలు దక్కించుకుంటూ స్టార్ హీరోల సరసన నటిస్తూ అదరగొట్టింది. రకుల్ ఇటీవల పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందీ యువ నిర్మాత, నటుడు జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుంది ఈ బ్యూటీ. అది అలా ఉంటే రకుల్.. తాజాగా కొన్ని ఫొటోలను పంచుకుంది. ఈ ఫొటోల్లో రకుల్ మరింత అందంగా అదరగొడుతోంది. ఈ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.